రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ఆసిఫాబాద్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మానవహక్కుల వేదిక 10వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ మొజయిత్‌ఖాన్ అన్నారు. గురువారం రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల14,15తేదీల్లో ఏపీలోని అనంతపూర్‌లో మానవహక్కుల వేదిక రాష్ట్రమహాసభలను నిర్వహి స్తున్నామని జిల్లా నుంచి అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తిరుపతి, మారుతి, మారు, భీంరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతాజయంతి

చింతలమానేపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖర్జవెల్లి గ్రామంలోని ఓంకారఆశ్రమం, గీతా మందిరంలో గీతాజయంతిని భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర నందగిరిస్వామి, అంబేదనందగిరిస్వామి, నారాయణ నందగిరిస్వామి,సదాశివానందస్వామి, బ్రహ్మచారి శివరామస్వామి భక్తులకు ప్రవచనాలు వినిపించారు. 118మంది దంపతులతో హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పత్తి కొనుగోళ్ల నిలిపివేత

జైనూర్, డిసెంబరు12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సీసీఐలో ఈనెల14, 15,16తేదీల్లో పత్తికొనుగోళ్లు నిలిపి వేసినట్లు మార్కెట్‌కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్ గురువారం తెలిపారు. జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో పత్తినిలువలు అధికమైనందున కొనుగోళ్లను నిలిపివేశామని రైతులు గమనించాలని కోరారు. తిరిగి సోమవారం నుంచి పత్తికొనుగోళ్లు యథావిధిగా నిర్వహిస్తామన్నారు.



- రూ.2 లక్షలకు పైగా రుణం తీసుకున్న రైతుల్లో ఆందోళన..
- రుణమాఫీ కోసం తప్పని ఎదురుచూపులు..
- ఇప్పటికీ నాలుగు జాబితాల్లో పేర్లు లేకపోవడంతో మాఫీ కాని రైతుల్లో నిరాశ..
- మరో జాబితాపై సందిగ్ధం..
- జిల్లాలో ఇంకా 20-30శాతం వరకు రైతులకు మాఫీ జరగలేదని అంచనా..



మాఫీ అయ్యేనా..?

జిల్లాలో రూ.2లక్షల పైన రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ కాలేదు. ఎన్నికలకు ముందు రూ.2లక్షల రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ రైతులందరికీ అమలు చేయడంలో విఫలమైంది. - చింతలమానేపల్లి

రెండు లక్షల రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందుతున్నారు. మాఫీ కాని వాళ్లల్లో చాలా మంది సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోపు దశల వారీగా రుణమాఫీ చేసుకుంటూ వచ్చారు. సాగు కోసం, కుటుంబ అవసరాలు, పిల్లల చదువుల కోసం రైతులు అప్పులు తీసుకున్నారు. ఒక కుటుంబంలో వేరు వేరు వ్యక్తులు రెండు లక్షల పైన రుణం తీసుకున్నారు. ఇలాంటి వారికి మాఫీ కాలేదు. దీంతో వారంతా తీవ్ర నిరాశలో ఉన్నారు.

మరో జాబితాపై సందిగ్ధం..

జిల్లాలోని 15మండలాల పరిధిలో 1.19లక్షల మంది పంట రుణాలు తీసుకున్నట్లు అంచనా. రూ.1లక్ష లోపు రుణాలు తీసుకున్నవారు 22వేల మంది, రూ.1.5లక్షల లోపు తీసుకున్న వారు 14,623 మంది ఉన్నారు. మూడు విడతల్లో 51,523మంది రైతుల ఖాతాల్లో రూ.465.84కోట్లు జమయ్యాయి. గత నెలాఖరున నాలుగో విడత కింద 3,664 మంది ఖాతాల్లో రూ.41.30కోట్లు జమ చేశారు. ఈ నాలుగు విడతల్లోనూ చాలామంది అర్హులు రుణమాఫీకి దూరమయ్యారు. ప్రభుత్వం ఐదో విడత విడుదల చేస్తుందా లేక ఇదే చివరిదా అని ఆందోళన మొదలైంది. రూ.2 లక్షల లోపు రుణాలు తీసుకొని మొదటి మూడు విడతల జాబితాలో పేరుదక్కని వారికి నాలుగో విడత ద్వారా మాఫీ అయినట్లు అధికారులు చెబుతున్నారు. రూ.2లక్షలకు పైగా ఉన్న మొత్తాలను తిరిగి బ్యాంకుల్లో చెల్లించిన రైతులకు త్వరలోనే మాఫీ అవుతుందంటున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం ఈ విషయంలో స్పష్టత లేదు. ఇంకా జిల్లాలో 20 నుంచి 30 శాతం మాఫీ కాలేదని రైతులు చెబుతున్నారు.

తేదీని ప్రకటిస్తే మేలు..

రూ.2లక్షలకు పైగా ఉన్న రైతులు, రైతు కుటుంబ సభ్యులకు రూ.2లక్షల మాఫీ కోసం ఓ తేదీని ప్రకటించి ఈ తేదీలోపు 2లక్షల పైన ఉన్న డబ్బులను చెల్లించాలని ప్రకటిస్తే రైతులు ఆ తేదీలోపు బ్యాంకులకు మిగతా డబ్బులు చెల్లించే అవకాశం ఉంటుంది. దీని ఆధారంగా బ్యాంకులకు చెల్లించిన రైతుల వివరాలు సేకరించి వారికి రుణం రూ.2లక్షల వరకు మాఫీ చేయడానికి అవకాశం ఉంటుంది. కానీ రూ.2లక్షల పైన డబ్బులు బ్యాంకులకు కొందరు రైతులు చెల్లించినా వారికి రుణమాఫీ కాకపోగా, పాత అప్పు తీసుకున్నట్లే ఆన్‌లైన్‌లో చూపుతోందంటున్నారు. డబ్బులు చెల్లించిన రైతుల వివరాలు ప్రభుత్వం తీసుకొని అర్హత ఉన్న రైతులందరికీ మాఫీచేయాలని రైతులు కోరుతున్నారు.

ఇప్పటికీ రుణమాఫీ కాలేదు..

లాట్కారి సత్తయ్య, రైతు, చింతలమానేపల్లి



నేను, నాతో పాటు నా కుటుంబ సభ్యులకు కలిపి మొత్తం 2.6లక్షల పంట రుణం బ్యాంకులో తీసుకున్నాం. ఇందులో రెండు లక్షల పైన మొత్తాన్ని బ్యాంకులో కట్టమని ప్రభుత్వం చెబితే కట్టి రెండు నెలలు పైనే గడుస్తున్నా రెండు లక్షలు ఇప్పటికీ మాఫీకాలేదు. అర్హులైన రైతులంద రికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి. ఇంకా పూర్తి స్థాయిలో రుణమాఫీ కాని రైతులు చాలా మంది ఉన్నారు.

గ్రూపు-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

ఆసిఫాబాద్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఈ నెల 15,16తేదీల్లో జిల్లాలో జరగనున్న గ్రూపు-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపుకలెక్టర్‌లు దీపక్‌తివారి,డేవిడ్, డీఆర్వో లోకేశ్వర్ రావుతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, శాఖాధికారులు, పరీక్షల పరిశీలకులు, రూట్‌అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఆర్టీసీ, వైద్య, విద్యుత్‌శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లతో పరీక్షలనిర్వహణపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గ్రూపు-2 పరీక్షలను ప్రశాంతంగ నిర్వహంచేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో 18పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షాకేంద్రం ఆవరణ, ముఖ్య పర్యవేక్షకుల గదులలో సీసీ కెమెరాలు, ప్రతిపరీక్షగదిలో గోడగడియారాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలో మొత్తం4పేపర్లు ఉంటాయని, 15న2పేపర్లు, 16న 2పేపర్లు ఉంటాయన్నారు. పరీక్షల సమయంలో ఇంటర్నెట్, జిరాక్స్‌సెంటర్లు, స్టేషనరీ షాపులు, ఇతర దుకాణాలు మూసిఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద బందోబస్తుతోపాటు పెట్రోలింగ్ పార్టీలను నియమించామని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రాజకీయపార్టీలు వివిధసంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు, పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త లక్ష్మీనర్సింహ, పరీక్షకేంద్రాల ముఖ్యపర్యవేక్షకులు, అధికారులు, స్క్వాడ్, రూట్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

ఆశ్రమ, గురుకుల, కస్తూర్బా, ఆదర్శ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌లు దీపక్‌తివారి, డేవిడ్‌తో కలిసి అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో కొనసాగుతున్న పాఠశా లలు, వసతిగృహాల ప్రిన్సిపాళ్లు, ప్రత్యేకాధికారులు, వార్డెన్‌లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులపై ప్రత్యేకదృష్టి సారించి మెనూప్రకారం సకాలంలో పోషకవిలువలతో కూడినఆహారాన్ని అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు డైట్‌చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 20శాతం పెంచిందన్నారు. వంటగదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీరు, వంటలలో వినియోగించే నీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. స్టాక్ అధిక మొత్తంలో ఉండకూడదన్నారు. బియ్యంసంచులు గోడకు ఆనుకొని ఉంచకూడద న్నారు. మెనూపట్టిక ఫ్లెక్సీలను వంటగది, భోజనశాల వద్ద ప్రదర్శించాల న్నారు. కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్‌కులాల ఉపసంచాలకులు సజీవన్, డీఈవో ఉదయ్‌బాబు, ప్రధానో పాధ్యాయులు, వసతిగృహ సంక్షేమాధి కారులు పాల్గొన్నారు.

సకాలంలో బియ్యం సరఫరా చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలకు నిర్ణీత గడువులోగా బియ్యం సరఫరాచేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గల ఎంఎల్ఎస్ పాయింట్‌ను అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సందర్శించి బియ్యం నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి కేటాయించిన ప్రకారం పాఠశాలలు, గురుకులాలు, అంగన్‌వాడీలకు నిర్ణీత సమయంలో బియ్యం సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్‌లో పేర్కొన్న వాహనాలను మాత్రమే వినియోగించాలని, ఈ వాహనాలకు జీపీఎస్ ట్యాగ్ చేయాలని తెలిపారు. ఆయనవెంట డీఎం కార్పొరేషన్ వెంకట్‌నర్సింహ, తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



ఎంఎల్ఎస్ పాయింట్‌లో బియ్యంను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

పరీక్షకేంద్రాల వద్ద బీఎన్‌ఎస్ఎస్ 163 అమలు

ఆసిఫాబాద్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): గ్రూపు-2పరీక్షల నేపథ్యంలో జిల్లాలో ఈనెల15,16తేదీల్లో పరీక్షాకేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్‌ఎస్ఎస్ యాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసెక్షన్ ఈనెల 15న ఉదయం 6నుంచి 16వతేదీ సాయంత్రం 6గంటల వరకు అమలులో ఉంటుందన్నారు. అయిదుగురికి మించి గుంపులుగా తిరగరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డీజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదన్నారు. పరీక్షల సమయంలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసి ఉంచాలన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు సహకరించాలన్నారు.

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సర్వశిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతోంది. గురువారం నాటికి మూడవరోజుకు చేరుకుంది. ప్రభుత్వతీరును నిరసిస్తూ టీకప్పులను చేతిలో పట్టుకొని వినూత్నరీతిలో నిరసన వ్యక్తంచేశారు. వీరి ఆందోళనకు టీపీఆర్టీయూ, ఏఐటీయూసీ నాయకులతోపాటు సిర్పూర్(టి) ఎంఈవో వేణుగోపాల్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. గురువారం నాటి దీక్షలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు శృతిక, నాగసుధ, తుకారాం, మోహన్, నగేష్, సంతోష్, అనూప్, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అదనపుకలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభచాటాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శక్రీడాపాఠశాలలో మున్సిపల్ స్థాయి సీఎంకప్‌పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడానైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్షేత్రస్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తామన్నారు. వివిధరకాల క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్రీడల్లో ప్రతిభకనబర్చి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సుభాష్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, క్రీడాధికారిణి మీనారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు జంగు, పీడీ, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య



రాస్తారోకో చేస్తున్న జర్నలిస్టులు, ఆయా పార్టీల నాయకులు

ఆసిఫాబాద్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): సినీ నటుడు మోహన్‌బాబు జర్నలిస్టులపై దాడికి దిగడం హేయమైన చర్య అని మాజీ జడ్పీటీసీ, బీజేపీ సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌చౌక్‌లో మోహన్‌బాబు జర్న లిస్టులపై చేసిన దాడికి నిరసనగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టుల ఆందోళనకు బీజేపీ, బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, సీపీఎం, బీసీ సంక్షేమసంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అరిగెల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేయడం బాధాకరమన్నారు. రాష్ట్రప్రభుత్వం చొరవతీసుకొని జర్నలిస్టులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించి మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రింట్‌అండ్ ఎలక్ట్రానిక్‌మీడియా ప్రతినిధులు, ఆయాపార్టీలు, సంఘాల నాయకులు కేశవరావు, నారాయణ, నాగరాజు, జాబిరే రవిందర్, డాక్టర్ రమేష్, దినకర్, కార్తీక్, శంకర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

జైనూర్: మీడియా ప్రతినిధులపై దాడిచేసిన సినీనటుడు మోహన్ బాబుపై హత్యాయత్నం కేసునమోదు చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్‌చేశారు. మండలకేంద్రంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వార్తల కవరేజీ కోసం వెళ్ళిన మీడియా ప్రతినిధులపై మోహనబాబు అతని అనుచరులు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు పొలిపెల్లి నరేందర్, రామేశ్వర్, కాంబ్లే అన్నారావ్, సోయం దినకర్‌షావ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యశ్వంతరావు అంబేద్కర్ జయంతి



నివాళులు అర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

వాంకిడి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ కుమారుడు యశ్వంతరావు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వాంకిడి జైత్వాన్ బుద్ధవిహార్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ప్రసాద్, మహేష్, శ్యాంరావు, రమేష్, రోషన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ముందుకు సాగాలి

ఆసిఫాబాద్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఐక్యంగా ముందుకు సాగాలని భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాములు అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన జిల్లాకమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏడాది కాలంలో భవనకార్మికులకు ఒరిగిందేమిలేదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పనిప్రదేశంలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. వెల్ఫేర్‌బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు కార్మికులు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలన్నారు. సమావేశంలో ఆసంఘంజిల్లాఅధ్యక్షుడు బాల్‌కిషన్, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్,రాజేందర్,రాంచందర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాములు

నష్టపరిహారం చెక్కులు అందజేత

వాంకిడి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని బండకాసా గ్రామానికి చెందిన సోయంబాబురావుకు రూ.20వేల నష్టపరిహారం చెక్కును గురువారం డిప్యూటీరేంజ్ అధికారి సరోజరాణి అందించారు. గతనెల మండలంలోని ధాబా గ్రామశివారులో పులిదాడిలో గాయపడిన ఆవు మరణించిందన్నారు. ఆవుయజమాని బాబురావుకు ప్రభుత్వం రూ.20 వేల నష్టపరిహారం మంజూరు కాగా యజమానికి అందించామన్నారు. ఇందాని అటవీప్రాంతంలో పులిదాడిలో లేగదూడ మృతిచెందగా యజ మాని దుర్గంనిర్మలకు రూ.20వేలు నష్టపరిహారం చెక్కు అందించామ న్నారు. కార్యక్రమంలో బీట్ అధికారి నాగేందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు సామాజిక దురాచారం

పెంచికలపేట, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): బాల్యవివాహాలు సామాజిక దురాచారమని ఎస్సై కొమురయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల బాలల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధి, భవిష్యత్‌పై ప్రభావం పడు తుందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే 1098, డయల్100కి సమాచారం అందించాలన్నారు.

అఖిలపక్ష పార్టీల నాయకులతో సమావేశం

బెజ్జూరు/సిర్పూర్(టి), డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు, సిర్పూర్(టి) మండలకేంద్రాల్లోని ఎంపీడీవోకార్యాలయాల్లో గురువారం గ్రామపంచాయతీ ఎన్నికలపై అఖిలపక్షం నాయకులతో ఎంపీడీవోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీలవారీగా పోలింగ్‌బూత్‌ల వివరాలను వివరించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. సిర్పూర్(టి)గ్రామ పంచాయతీలోని బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్‌కేంద్రంలో ఓటువేసేటప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పోలింగ్‌కేంద్రాన్ని మార్చాలని కోరారు. దీంతో ఎంపీడీవో స్పందిస్తూ ఈవిషయాన్ని అదనపుకలెక్టర్ దృష్టికి తీసుకుపోతానని అన్నారు.

లాప్‌టాప్, మొబైల్ ఫోన్ అప్పగింత

ఆసిఫాబాద్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ డిపోకు చెందిన చంద్రాపూర్-ఆసిఫాబాద్ బస్సులో ప్రయాణంచేసి బస్‌లో లాప్‌టాప్, మొబైల్ ఫోన్ మరిచిపోయిన జాడేశృతికి గురువారం ఆర్టీసీ యాజమాన్యం తిరిగి అప్పగించింది. బుధవారం చంద్రాపూర్ నుంచి ఆసిఫాబాద్ బస్సులో ప్రయాణిస్తూ లాప్‌టప్, మొబైల్‌ఫోన్‌ను బస్సులోనే మరిచిపోవడంతో డ్రైవర్, కండక్టర్లు గురించి డిపోమేనేజర్ విశ్వనాథ్‌కు సమాచారం అందించారు. ఈ విషయమై జాడి శృతి ఫిర్యాదు చేయగా తిరిగి ఆమెకు మహారాష్ట్రలోని రాజురా డిపోబస్‌స్టేషన్‌లో కండక్టర్ గుండా శ్రీనివాస్ శృతి తమ్ముడు శ్రావణ్‌కు అప్పగించారు. దీంతో ఆర్టీసీసిబ్బందిని పలువురు అభినందించారు.



కెరమెరిలో చలి మంట కాగుతున్న గ్రామస్థులు

చలికి వణుకుతున్న పల్లెలు

కెరమెరి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): కొన్ని రోజులుగా చలితీవ్రత పెరగడంతో పల్లెప్రజలు వణికిపోతున్నారు. సాయంత్రం 5గంటల నుంచి చలిగాలులు వీస్తుండడంతో ఆయాగ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలు నెగళ్లు పెట్టుకుంటున్నారు. చలి నుంచి కాపాడుకోవడానికి రాత్రి 10గంటల వరకు సైతం నెగళ్లవద్ద గ్రామస్థులు మంటలు కాగుతున్నారు. ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లేవారు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు చలితీవ్రతకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సిర్పూర్(యు)లో 7.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

ఆసిఫాబాద్: జిల్లాలోని ఏజెన్సీమండలాలు చలికి వణికిపోతున్నాయి. గురువారం జిల్లాలోని సిర్పూర్(యు) మండలంలో 7.3డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. తిర్యాణి మండలంలో 8.6, కెరమెరిలో 8.8, వాంకిడిలో 10.1డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

కమిషనర్‌ను కలిసిన ఆదివాసీ నాయకులు

జైనూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను గురువారం ఆదివాసీ సంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనకయాదవ్‌రావ్, నాయకులు మడావి భీంరావ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఏజెన్సీ ప్రాంతం లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తగిన మందులు, వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండటంతో సరిపడువైద్యం అందడంలేదని వినతిపత్రంలో కోరారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కనక యాదవ్‌రావ్

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

కౌటాల, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల టీఎస్‌యూటీఎఫ్ కార్యవర్గంను గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆర్‌వినోద్, ప్రధానకార్యదర్శిగా సుగుణాకర్, ఉపాధ్యక్షులుగా జెకృష్ణ, కెశిరీష, కోశాధికారిగా రాపూజీ, కార్యదర్శులుగా కృష్ణమూర్తి, ఆర్‌కృష్ణ, రాకేష్, ప్రవళిక, ఆడిట్‌కమిటీ కన్వీనర్‌లుగా తిరుపతి, చంద్రమౌళి, మహిళాకన్వీనర్‌గా కల్పన, కళావతి, అకాడమిక్ కన్వీనర్‌గా విలాస్, విట్టల్, సోషల్‌మీడియా కన్వీనర్‌లుగా ప్రశాంత్, సాయి కుమార్, చిలుకయ్య, అంతోని, ధర్మయ్యను ఎన్నుకున్నారు.

చింతలమానేపల్లి: టీఎస్‌యూటీఎఫ్ చింతలమానేపల్లి మండల కార్యవర్గంను గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేష్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా విఘ్నేష్, ఉపాధ్యక్షులుగా రాకేష్, శ్రీదేవి, కోశాధికారిగా రవికుమార్, కార్యదర్శులుగా రాజన్న, విశ్వనాథ్, సచిన్, పుష్ప, ఆడిట్‌కమిటీ కన్వీనర్‌గా రవీందర్, కిరణ్‌కుమార్, శ్రీవాణి, అకాడమిక్ కమిటీకన్వీనర్‌గా రవికుమార్, స్నేహాల్ వంశీ, సోషల్‌మీడియా కన్వీనర్‌గా తిరుపతి, శ్రీకాంత్ గౌడ్, కళ్యాణ్‌కుమార్, రఘుపతి తదితరులను ఎన్నుకున్నారు.

క్రైం కార్నర్

ముగిసిన అంత్యక్రియలు
తరలివచ్చిన బంధువులు, స్నేహితులు

బెల్లంపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తాండూర్ మండలం కాసిపేటలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నలుగురి మృతదేహాలకు బుధవారం రాత్రి అంత్యక్రియలు పూర్తయ్యాయి. సముద్రాల మొండయ్య, అతని భార్య శ్రీదేవి, కొడుకు శివప్రసాద్, కూతురు శ్రీచైతన్యలు కూల్‌డ్రింక్‌లో క్రిమిసంహారక మందు కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా వరంగల్‌లోని ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వరంగల్ నుంచి అంబులెన్స్‌ల్లో కాసిపేటకు మంగళవారం రాత్రి తీసుకువచ్చారు. అప్పటికే బంధువులు అంత్యక్రియలకు సంబంధించి రేచిని రైల్వేస్టేషన్ వెనుక నుంచి కాసిపేటకు వెళ్లే దారిలో ఏర్పాట్లు చేశారు. ఒకేసారి నాలుగు మృతదేహాలకు ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించవద్దని స్థానికులు చెప్పడంతో సమీప ప్రాంతంలోని డంపింగ్‌యార్డు వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబంలోని నలుగురు ఆత్మహత్య చేసుకోగా కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. మృతుడు సముద్రాల మొండయ్య తమ్ముడు శ్రీనివాస్ ఆయన భార్య రోదనలు కలచివేశాయి. కడచూపు చూసేందుకు మృతురాలు శ్రీదేవి కుటుంబ సభ్యులు, శివ ప్రసాద్ స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మొండయ్య తమ్ముడు శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించారు. మొండయ్య రోజు ఉదయం ఇంటింటికి వెళ్లి పాలు సరఫరా చేసేవాడు. కిరాణం షాపు నిర్వహిస్తూ అందరితో కలిసి మెలిసి ఉండేవాడని గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

చెన్నూరు, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మహంకాళి వాడకు చెందిన లక్కాకుల సంతోష్ (25) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చెన్నూరులోని ఓ ఫైనాన్స్ కంపెనీలో సంతోష్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. సంతోష్ గతంలో కిడ్నీలో రాళ్లు రాగా ఆపరేషన్ అయ్యింది. బుధవారం మధ్యాహ్నం నడుము నొప్పిగా ఉందని ఇంటికి వెళ్తున్నానని కార్యాలయం నుంచి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి ఫోన్ చేసి గోదావరి నది వద్ద పురుగుల మందు తాగానని చెప్పాడు. కుటుంబీకులు వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో ఉండగా చెన్నూరు ఆసుపత్రికి, అక్కడి నుంచి కరీంనగర్‌కు తరలించారు. గురువారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. కిడ్నీ నొప్పి భరించలేక పురుగుల మందు తాగి మృతి చెందాడని మృతుడి అన్న సాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ సుబ్బారావు తెలిపారు. తల్లి, ఇద్దరు సోదరులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

బెల్లంపల్లిరూరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టేకులబస్తీకి చెందిన బొల్లి సుమిత్‌చంద్ర గురువారం తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బొల్లి సుమిత్‌చంద్ర, బూడిదగడ్డ బస్తీకి చెందిన వెంగళ శిరీషలు 2001లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి పాప జన్మించింది. అనంతరం దంపతుల మధ్య గొడవలు జరగడంతో వేర్వేరుగా ఉంటున్నారు. శిరీష భర్తపై 2003లో బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి నుంచి దంపతులు కోర్టు వాయిదాలకు వెళ్తున్నారు. సుమిత్‌చంద్రకు రెండేండ్లుగా కూతురును చూసే అవకాశం లేకుండా పోయింది. గురువారం కోర్టు వాయిదాకు వచ్చిన సుమిత్‌చంద్ర కూతురును చూపించాలని అత్తగారింటికి వెళ్లి భార్యతో గొడవపడ్డాడు. దీంతో ఆమె తాళ్లగురిజాల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి భర్త కొట్టాడని పోలీసులకు చెప్పింది. దీంతో సుమిత్‌చంద్రను పోలీసులు మందలించి పంపించారు. కూతుర్ని చూపించకుండా తనపై తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులతో దూషించిందని మనస్తాపానికి గురయ్యాడు. అప్పటికే వెంట తెచ్చుకున్న హెయిర్ డైని తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గమనించిన పోలీసులు బెల్లంపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై ఎస్‌ఐ రమేష్‌ను వివరణ కోరగా దంపతుల మధ్య గొడవ జరగగా పోలీస్‌స్టేషన్ ఎదుట సుమిత్‌చంద్ర హెయిర్ డై తాగడంతో వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి


వైకుంఠం (ఫైల్)

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి బైక్ ఢీకొన్న ఘటనలో మంద వైకుంఠం(70) అనే హమాలీ కార్మికుడు మృతి చెందాడు. సీసీసీలోని రాజీవ్‌నగర్‌కు చెందిన వైకుంఠం లారీలపై బొగ్గు లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి ఆర్‌కే 7 కాంటా వద్ద రామకృష్ణాపూర్ నుంచి ఇందారం వైపు బైక్‌పై వెళ్తున్న ఆకుదారి రమేష్ అనే వ్యక్తి అతన్ని ఢీకొట్టాడు. గాయపడిన వైకుంఠంను మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి చనిపో యాడు. మృతుడికి ఒక కూతురు ఉన్నది. వైకుంఠం భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్‌ఐ సంతోష్ తెలిపారు.

పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

వాంకిడి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర నుంచి అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని గురువారం పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి నుంచి ఎంహెచ్ 33టీ 5251నంబరు గల పికప్ వాహనంలో 7పశువులు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మండల కేంద్రంలోని లంజన్‌వీరా ఎక్స్ రోడ్డు వద్ద వాహనాన్ని పట్టుకున్నామన్నారు. వారి వద్ద పశువులకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో రవాణా చేస్తున్న వ్యాపారి షేక్ ఇస్మాయిల్, షేక్‌అమీన్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుకున్న పశువులను కాగజ్‌నగర్ గోషాలకు తరలించినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

హాజీపూర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయం ప్రిన్సిపాల్ రావుల రామన్న పేర్కొన్నారు. యుఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రూపొందించిన మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రూపొందించిన పోస్టర్లను గురువారం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. చెడు వ్యసనాల బారిన పడితే సమాజంలో గుర్తింపు ఉండదని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు చెవుటు మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్లకు సన్మానం

కన్నెపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్ల శ్రీనివాస్, మహేష్‌లను గురువారం ఎస్‌ఐ గంగారాం సన్మానించారు. బదిలీ అయిన చోట మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

జైపూర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వ్యాపారులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఎస్‌ఐ శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం కిష్టాపూర్‌లోని సుందిళ్ల బ్యారేజీ వద్ద, కిష్టాపూర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను నియంత్రించవచ్చన్నారు. ఏదైనా దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను సులువుగా గుర్తించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలు అందజేత

దండేపల్లి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా మండల కేంద్రంలో యాసంగి వరి సాగు కోసం కునారం 1638 వరి విత్తనాలను ఏడీఏ ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. గురువారం వ్యవసాయ కార్యాలయ ఎంపిక చేసిన 125 ఎకరాలకు సరిపడా వరి విత్తనాలను అందించారు. రాయితీపై విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 15కిలోల బ్యాగు ధర రూ.303 ఉంటుందన్నారు. మండల వ్యవసాయ అధికారి గొర్ల అంజిత్‌కుమార్, ఏఈవోలు అఖిల్, మౌనిక,శరణ్య, శ్రీకన్య, సుజన్య, అర్చన్న, పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్లాస్టిక్ వ్యర్థాలు

- పర్యావరణానికి పెనుముప్పు ప్లాస్టిక్ వాడకం
- జిల్లాలో యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం
- అవగాహన కార్యక్రమాలు చేపడితేనే నివారణకు మార్గం


కాగజ్‌నగర్‌లో వివిధ అవసరాల కోసం వాడి పడేసిన ప్లాస్టిక్ కవర్లు

కాగజ్‌నగర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. డ్రెయినేజీలు, చెత్తకుప్పల్లో ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు ప్రమాదకరంగా మారుతున్నాయి.మామూలుగా ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. ప్లాస్టిక్ చేరటం వలన తాగునీరు కూడా కలుషితమవుతోంది. ప్రధానంగా ప్లాస్టిక్‌నుంచి బిస్‌ఫినాల్-ఎ, ప్తాలేట్ వంటి విషరసాయాలను వెలువడుతుండటంతో మనిషి హార్మోన్‌వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. తద్వారా దీర్ఘకాలిక వ్యాధులడమే కాకుండా ప్రాణాంతకమైన క్యాన్సర్ బారినపడి మృత్యువాత పడుతున్నారు. ప్లాస్టిక్ నివారించేందుకు అధికారులు అడపాదడపా దాడులు చేసి ఆ తర్వాత మరిచిపోతున్నారని పట్టణ వాసులు పేర్కొంటున్నారు. పట్టణంలో పర్యావరణానికి పెనుముప్పుగా మారిన పాలిథిన్ వినియోగం, విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లను వాడుతున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవటం లేదు. శుభకార్యాల్లో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు ఇతరత్ర వాటివినియోగం చేసి చెత్తకుప్పల్లో పడేయటంతో పశువులు తిని మృత్యువాత పడుతున్నాయి. జిల్లాలో ఎక్కడ కూడా తనిఖీలు పూర్తిస్థాయిలో చేపట్టడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే పట్టణంలోని పలువురు క్యాన్సర్ బారినపడి చికిత్స పొందుతున్నారు. మురికి కాలువలు, చెత్త కుప్పల్లో నిత్యం వాడే కవర్లే అధికంగా కనిపిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకంపై నిషేధం ఉన్నా ఆసిఫాబాద్, సిర్పూరు నియోజకవర్గాల్లో కఠిన చర్యలు లేకపోవడంతోనే ఈ దందా యథావిధిగా కొనసాగుతోందని ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్లాస్టిక్ నిరోధానికి చర్యలు తీసుకోవాలని పట్టణప్రజలు కోరుతున్నారు.

అందరికీ అవగాహన కల్పిస్తున్నాం..

ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగంపై ప్రతినిత్యం నిఘా పెడుతున్నాం. కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో ప్రతీరోజు సిబ్బందితో తనిఖీలు చేపడుతున్నాం. జరిమాన కూడా విధిస్తున్నాం. చిరువ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నాం. ఎవరూ కూడా ప్లాస్టిక్ కవర్లు వాడవద్దు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అంతా కృషి చేద్దాం. ఇందుకు అంతా సహకరించాలి.

-ప్రణీల్ కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, కాగజ్‌నగర్

ఆరోపణలు అర్థరహితం

చింతలమానేపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ కొలావార్ల తెగను ఎస్టీలు కాదంటూ దుష్ప్రచారం చేయడం అర్థరహితమని కొలావార్ సేవాసంఘం మండలాధ్యక్షుడు శంకర్ అన్నారు. మండలకేంద్రంలోని కుమరం విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించే చలో బెజ్జూరు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీ కొలావార్ల తెగ 1950నుంచి తాము అత్యంత వెనకబడి జీవిస్తోందన్నారు. 2002లో మన్నెవార్లుగా ఆదివాసీ ఎస్టీజాబితాలో ఉన్నామన్నారు. 2003లో కేంద్రప్రభుత్వం మమ్మల్ని మన్నెవార్‌కు బదులుగా కొలావార్‌లుగా పార్లమెంట్‌లో చట్టం చేసిందన్నారు. కొలావార్‌ల చైతన్యాన్ని, ఐక్యమత్యాన్ని ఓర్వలేని వారు తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, వెంకన్న, కిష్టయ్య, పణేందర్, భగవాన్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కెరమెరి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్టార్‌ఫంక్షన్ హాల్‌లో మాజీవైస్‌ఎంపీపీ అబ్దుల్‌కలాం జన్మదినం సందర్భంగా రక్తదానశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుగ్రామాల నుంచి వచ్చిన యువకులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తంను ఆసిఫాబాద్ బ్లడ్ బ్యాంకుకు పంపించనున్నట్లు నిర్వాహకులు రిజ్వాన్ తెలిపారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం


వాంకిడిలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

వాంకిడి, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వైద్యశాఖ క్రీడామైదానంలో గురువారం మండలస్థాయి సీఎంకప్ పోటీలను తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శివ చరణ్‌కుమార్, ఎంపీవో ఖాజాఅజీజుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ పెంటయ్య, పీడీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దహెగాం: మండలంలోని కల్వాడ ఆశ్రమోన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సీఎంకప్ పోటీలు ప్రారంభించారు.

కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

తిర్యాణి: మండలంలో నిర్వహిస్తున్న మండలస్థాయి సీఎంకప్ క్రీడాపోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లేష్, ఎస్సై మాదవ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో అంజయ్య, పీడీలు, పీఈటీలు లక్ష్మణ్, శ్రీనివాస్, సుభాష్, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: స్థానిక జడ్పీసెకండరీ పాఠశాలలో రెండురోజుల పాటు నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం ముగిసాయి. ఈ సందర్భంగా ఆటలపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ కుడ్మెతవిశ్వనాథ్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఆడ బీర్షావ్, ఎంఈవో మధుకర్, ఎస్‌ఐ సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంలో రెండురోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎంకప్ క్రీడలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు ఎంపీడీవో సత్యనారాయణ మెమోంటోలు, కప్‌లను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగాపూర్: క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయని లింగాపూర్ తహసీల్దార్ రాజేంద్రప్రసాద్‌వర్మ, ఎంఈవో శ్రీనివాసరావు, ఎంపీడీవో క్రిష్ణారావు అన్నారు. రెండు రోజుల నుంచి నిర్వహించిన సీఎం కప్ ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతులను, ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామచందర్, ఎంపీవో రజనీకాంత్‌రెడ్డి, భూపతిరెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.



పాత కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్వో వాటర్‌ప్లాంట్లలో గతంలో పనిచేసిన కాంట్రాక్టుకార్మికులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టుకార్మికుల సంఘం (ఎస్‌సీకే ఎస్-సీఐటీయూ) రాష్ట్రఅధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. గురువారం శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వెంటనే మళ్లీ టెండర్ పిలిచి పాత కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకితీసుకొని న్యాయంచేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని ఆయనహెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి కాసిపేట రాజశం, సురేష్, రాజు, వెంకటేశ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రియాజ్‌అహ్మద్ కోరారు. గురువారం ఆయన ఏరియా నాయకులతో జీఎం సూర్యనారాయణను కలిశారు. ఏరియా కమిటీని, పిట్ కార్యదర్శులను జీఎంకు పరిచయం చేశారు. కార్మికుల సమస్యలను ప్రస్తావించగా, పరిష్కారానికి జీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ ఏరియాఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, కార్యదర్శి వి అనిల్‌రెడ్డి, ఏరియా నాయకులు, అన్ని గనులు, విభాగాల పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

23న నిరసనలు తెలియజేయండి

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు కార్మికుల సమ స్యల పరిష్కారానికి ఈనెల23న సింగరేణివ్యాప్తంగా నిరసనలు తెలపాలని సింగరేణి కాంట్రాక్టుకార్మికుల సంఘం (ఎస్‌సీకే ఎస్-సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి మధు ఒక ప్రకటనలో తెలిపారు. 23నసింగరేణి ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహిస్తారని, ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు బ్యాడ్జీలు, నల్ల జెండాలతో సింగరేణివ్యాప్తంగా నిరసనలు తెలపాలన్నారు. ఉత్సవాల వేదిక నుంచే సమస్యల పరిష్కారానికి హామీవెలువడేలా అన్ని సంఘాలకు చెందిన కాంట్రాక్టు కార్మికులు రాజకీయాలకు అతీతంగా నిరసనలు తెలిపి హక్కులు సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

కేకే5గని నూతన ట్రైనీ సంక్షేమాధికారిగా రవళి

మందమర్రి టౌన్, డిసెంబర్ 12(ఆంధ్రజ్యోతి): ఏరియాలోని కేకే5 గనికి నూతనంగా నియమితులైన ట్రైనిసంక్షేమాధికారి ఆకుల రవళిని గురువారం ఏఐటీయూసీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఈ సందర్భంగా పరిచయం చేసుకున్నారు. అనంతరం కేకే5 గని ఇన్‌చార్జి కంది శ్రీనివాస్, పిట్‌కార్యదర్శి గాండ్ల సంపత్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల సాధనకోసం పనిచేసే అధికారులకు తమ యూనియన్ సహకారం ఉంటుందని తెలిపారు. ఆయనతోపాటు కేకే5 గని సంక్షేమాధికారి మాస్కుల కార్తీక్, నాయకులు సోముశెట్టి రాజేషం, శ్రీకాంత్, సంతోష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

డీవైజీఎంను సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు

మందమర్రి టౌన్, డిసెంబర్ 12(ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియా స్టోర్స్‌కు నూతనంగా వచ్చిన డీవైజీఎం సురేష్‌బాబును గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో బ్రాంచిసెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ బీమనాథుని సుదర్శన్, జాయింట్‌సెక్రెటరీ కందిశ్రీనివాస్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ ముల్కల్లపల్లి వెంకటేశ్వర్లు, బ్రాంచి సోషల్ మీడియా ఇన్‌చార్జి గోవిందుల రమేష్, పిట్‌సెక్రెటరీలు కొత్తపల్లి శ్రీను, సీహెచ్‌పీ శర్మ, ఓదమ్మ, స్రవంతి, శ్రీలత, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదరహిత గనులుగా తీర్చిదిద్దుదాం: జీఎం



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలోని గనులను ప్రమాదరహితంగా తీర్చిదిద్దుదామని జీఎం ఎల్‌వి సూర్యనారాయణ అన్నారు. రక్షణ వారోత్సవాలను గురువారం శ్రీరాంపూర్‌ఓసీపీపై నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఓసీపీ ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా రక్షణలో కూడా ముందుందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అధికారి టి శ్రీనివాస్ మాట్లాడుతూ, రక్షణవిభాగంలో గతంలో సింగరేణి వ్యాప్తంగా మూడో బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈసారి మొదటిస్థానం పొందాలని కోరారు. తనిఖీబృందం ప్రతినిధి, జీఎం (ఈఅండ్‌ఎం) డీవీఎస్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఏరియా ఇంజనీరు చంద్రశేఖర్‌రెడ్డి, గని మేనేజర్ బ్రహ్మాజీరావు, రక్షణాధికారి శ్రీనివాస్, సంక్షేమాధికారి శంకర్, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రక్షణే ప్రథమం..రక్షణే ఎల్లప్పుడు: జీఎం


రక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మందమర్రి టౌన్, డిసెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగుల రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉత్పత్తి సాధించాలని రక్షణ కమిటీకన్వీనర్ ఆర్ నారాయణ రావు, ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. గురువారం ఏరియాలోని ఆర్కే ఓసీని రక్షణ కమిటీ బృందం తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఓసీలో ఉన్న పని ప్రదేశాలతో పాటు పరికరాలను పరిశీలించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి రక్షణసూత్రాలను పాటించడం ద్వారా ఎలాంటిప్రమాదాలు జరగవని తెలిపారు. రక్షణ వారోత్సవాలు అనే కాకుండా ప్రతి రోజు రక్షణ వారోత్సవాలనే పని చేయడం మంచిదని తెలిపారు. అనంతరం కమ్యునికేషన్‌సెల్ కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం విజయ ప్రసాద్, సభ్యులు ఎల్‌ఎస్‌వీ సునిల్ వర్మ, డీజీఎం వి రామకృష్ణ, అధికారులు లక్ష్మీరాజు, భాస్కర్‌రావు, లోకనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కార్డు పొందేందుకు మరో అవకాశం

కాసిపేట, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికుల కోసం కోల్‌ఇండియా మెడికల్‌కార్డు పొందేందుకు మరో అవకాశం కల్పిస్తూ తీర్మాణం చేసింది. గత సోమవారం రాయ్ పూర్‌లో జరిగిన ఆరవబోర్డు సమావేశంలో పదవీవిరమణ పొందిన కార్మికులకు సైతం మెడికల్‌కార్డు పొందడానికి అవకాశం కల్పిస్తూ కాంట్రీబ్యూటరీ పోస్టు రిటైర్‌మెంట్ మెడికల్‌స్కీం సమావేశంలో నిర్ణయం తీసుకుంది. ఇందులో మరో 12అంశాలపై చర్చ జరిగింది. ఇంతవరకు మెడికల్‌కార్డు పొందని రిటైర్‌మెంట్ కార్మికులకు మెడికల్‌కార్డు పొందడానికి వచ్చేఏడాది మార్చి31వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో కోల్ ఇండియా అనుబంధ బొగ్గుకంపెనీల నుంచి ఐదుగురు ప్రతినిధులు పాల్గొన్నారు. జాతీయ కార్మిక సంఘాలైన బీఎంఎస్, హెచ్‌ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించాలి

కాసిపేట, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించాలని డీజీఎం వెంకటరమణ అన్నారు. గురువారం కాసిపేట2వగనిలో నిర్వహించినమల్టీ డిపార్టుమెంటల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించడంలో అధికారులు, కార్మికులు కృషిచేయాలన్నారు. ఉత్తమసలహాలు అందించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్‌కార్యదర్శి దాగం మల్లేష్, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేష్, కేకేగ్రూపు ఏజెంటు రాందాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ డోర్లను పట్టుకున్న ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది

తాండూర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తాండూర్ మండలం మాదారంలోని సింగరేణి క్వార్టర్ ఐరన్ డోర్లను తొలగించి స్క్రాప్‌కు తరలిస్తుండగా సింగరేణి ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది గురువారం పట్టుకున్నారు. జమేదార్ దశరథం ఆధ్వర్యంలో సిబ్బంది మాదారంలో తనిఖీలు చేయగా ఆటోలో ఐరన్ డోర్‌లను తరలిస్తుండగా గ్రామశివారులో పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ.10వేలు ఉంటుందని జమేదార్ తెలిపారు. పట్టుకున్న సామాగ్రి, ఆటోను గోలేటి1 ఇంక్లైన్‌కు తరలించినట్లు తెలిపారు.

క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): అధికారులకు క్వార్టర్లు కేటాయించేందుకు గురువారం జీఎం కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వ హించారు. ఇందులో 29క్వార్టర్లకుగాను 13క్వార్టర్లను కేటాయించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం ఎన్‌సత్యనారాయణ, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, డీజీఎంలు పి అరవిందరావు, ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): కోల్‌ఇండియాకు ఎంపికైన సింగరేణి జట్టుకు ప్రగతిమైదానంలో ఇస్తున్నశిక్షణను ఎస్‌వోటు జీఎం ఎన్ సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. క్రీడాకారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని సింగరేణికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి బాజీసైదా, డీజీఎం(పర్సనల్) పి. అరవిందరావు, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి పాల్‌సృజన్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): కొత్తరోడ్డులో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సహాయకార్యదర్శి బొడ్డు ప్రభాకర్ కోరారు. ఈ మేరకు ఆయన జీఎం సూర్యనారాయణకు గురువారం వినతి పత్రం అందించారు. ఆయన వెంట కొంకట మొగిలి, హుస్సేన్‌తోపాటు 30మంది స్థానికులు ఉన్నారు.

కార్మికుడి మృతికి సంతాపం

శ్రీరాంపూర్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): కోల్ లోడింగ్ కార్మికుడు మంద వైకుంఠం మృతికి కోల్‌లోడింగ్, అన్‌లోడింగ్, లెవలింగ్, టార్పాలిన్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏనుగురవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వైకుంఠం కొన్నేళ్లుగా హమాలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని, సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కే7కాంటా వద్ద బుధ వారం రాత్రి విధుల్లోఉండగా, ద్విచక్రవాహనం ఢీకొని మృతిచెందాడన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు చెప్పారు.

న్యూస్ బాక్స్

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాజీమార్గం రాజమార్గమని ఎస్సై ఉదయ్‌కిరణ్ అన్నారు. శనివారం లక్షెట్టిపేట కోర్టులో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న కేసులతో కక్ష పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

దండేపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ పది, ఇంటర్మీడియేట్ ప్రవేశాలకు ఈనెల 16వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నరేందుల శ్రీనివాస్, సహాయ కో ఆర్డినేటర్ సంగర్స్ రాజేశ్వర్‌రావులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు పొందే అభ్యాసకులు ధ్రువీకరణ పత్రంతో సంప్రదించి, మీసేవ, ఆన్‌లైన్ సెంటర్‌లో చెల్లించాలన్నారు. వివరాలకు 8309769067 ఫోన్‌లో సంప్రదించాలన్నారు.

నియామకాలు


రమేష్

కాసిపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా దేవాపూర్ చెందిన అట్కపురం రమేష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్ తెలిపారు. బుధవారం రమేష్‌కు నియామక పత్రం అందించారు. రమేష్ సామాజిక కార్యక్రమాల్లో ముందుండడంతో నియమించినట్లు తెలిపారు. పేద కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.


సుందిళ్ల రాజయ్య

మందమర్రి టౌన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కెట్ ఏరియా 1వ జోన్‌కు చెందిన రచయిత, కవి, గాయకుడు సుందిళ్ల రాజయ్య జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులయ్యారు. జాతీయ చైర్మన్ డాక్టర్ సంపత్, రాష్ట్ర చైర్మన్ బుర్ర రమేష్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. మానవ హక్కుల సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని రాజయ్య తెలిపారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్


ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయలక్ష్మి

దండేపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కాసిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులంతా ఇళ్ల వద్ద వివిధ రకాల పిండి వంటలు తీసుకొని వచ్చి వేడుకలో ప్రదర్శించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై తిలకించారు. ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు సృజనాత్మకత వెలికి తీయవచ్చని పేర్కొన్నారు. హెచ్‌ఎం సులేఖ, ఉపాధ్యాయులు సుప్రజా, అశోక్, షరీఫ్ జయపద్ర పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్‌లో రాణిస్తున్న గురుకులాల విద్యార్థులు

● రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు

బెల్లంపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు సాఫ్ట్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్నారు. అరకొర వసతులు, నామమాత్రపు సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో ప్రతిభ చాటుతున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. క్రీడలతో పాటు చదువులో రాణిస్తూ వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకుంటున్నారు.

● సాఫ్ట్‌బాల్ క్రీడలో ప్రత్యేకత

గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినులు ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే. సాఫ్ట్‌బాల్ క్రీడల్లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. రోజు కోచ్‌లు, ఉపాధ్యాయుల సహాయంతో సాధన చేస్తున్నారు. జోనల్ స్థాయిలో గెలిచిన విద్యార్థినులను రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించేందుకు శిక్షణ ఇస్తున్నారు.


సాఫ్ట్‌బాల్ ఆడుతున్న విద్యార్థినులు


కోచ్‌తో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన గురుకుల విద్యార్థినులు

అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా..



మాది హాజీపూర్ మండలం. లక్షెట్టిపేట గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నా. అండర్ 14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రాణించాను. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి సాధించాను. క్రీడలో సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేస్తున్నాను.

-ఎం.హన్సిక, సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి

చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నా..



రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామం. లక్షెట్టిపేట గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నా. పాఠశాల స్థాయి నుంచే సాఫ్ట్‌బాల్ క్రీడలో రాణిస్తూ చదువులో సైతం ముందుంటున్నా. సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మూడు సార్లు ఆడి పతకాలు సాధించాను. రాష్ట్రం, దేశం తరుపున ఆడడం సంతోషాన్ని ఇచ్చింది.

- జె. ప్రవళిక, సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి

జాతీయ స్థాయిలో ఆడినందుకు గర్వంగా ఉంది



లక్షెట్టిపేట గురుకుల కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నా. చిన్నప్పటి నుంచి సాఫ్ట్‌బాల్ క్రీడపై ఆసక్తి ఉండేది. దీంతో పాఠశాల స్థాయి నుంచి క్రీడలో మెళకువలు నేర్చుకుని రాష్ట్రస్థాయిలో రాణించాను. గతేడాదిలో పూణెలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించడం గర్వంగా ఉంది.

- పి. భూమిక, సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి

అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం



మాది కాగజ్‌నగర్. స్థానిక గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. సాఫ్ట్‌బాల్ క్రీడపై ఆసక్తి ఉండడంతో రోజు ప్రాక్టీస్ చేస్తాను. జోనల్, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాను. దీంతో అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడలో ఆడేందుకు అవకాశం వచ్చింది. అంతర్జాతీయ క్రీడల్లో రాణించి బంగారు పతకం సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.

- ఎం. స్నేహ, సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

చెన్నూరు, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా పంచాయతీ అధి కారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ గ్రామీణ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో పాల్గొనే పంచాయతీ స్థాయి పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. క్రీడాకారులకు తాగునీరు, అల్పాహారం, భోజన సదుపాయాలపై ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకూడదన్నారు. ఎంపీడీవో మోహన్, తహసీల్దార్ మల్లికా ర్జున్, ఎంపీవో అస్మత్ అలీ, ఎంఈవో రాధాకృష్ణ మూర్తి, హెచ్‌ఎం అబ్దుల్ అజీజ్, హెచ్‌ఎంలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాసిపేట, (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మండల ప్రత్యేకాధికారి సాంబశివరావు అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడలు ఆడడం ద్వారా దేహదారుఢ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో సత్యనారాయణసింగ్, ప్రధానోపాధ్యాయుడు సాంబమూర్తి, పాల్గొన్నారు.

కోటపల్లి, (ఆంధ్రజ్యోతి): మోడల్‌స్కూల్ మైదానంలో రెండు రోజులుగా కొనసాగుతున్న సీఎం కప్ క్రీడలు ముగిశాయి. విజేతలైన క్రీడాకారు లకు ట్రోఫీలు, మెడల్స్ అందించారు. మండల స్థాయిలో గెలిచిన వారు జిల్లా స్థాయిలో పాల్గొం టారని ఎంపీడీవో లక్ష్మయ్య తెలిపారు. తహసీ ల్దార్ మహేంద్రనాథ్, ఎంఈవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ రాజశేఖర్, కార్యదర్శి సత్యనారాయణ, పీఈటీలు లింగన్న, రాజయ్య పాల్గొన్నారు.


క్రీడాకారులతో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు

వేమనపల్లి, (ఆంధ్రజ్యోతి): వేమనపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. తహసీల్దార్ రమేష్ క్రీడాకారులను పరిచయం చేసుకు న్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పీఈటీలు దాసరి మల్లేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

భీమిని, (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గంగా మోహన్ అన్నారు. ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి పోటీల ముగింపులో గెలు పొం దిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎం ఈవో కృష్ణమూర్తి, ఎస్సై విజయ్‌కుమార్, ఏపీవో భాస్కర్‌రావు, కార్యదర్శి పాల్గొన్నారు.

కన్నెపల్లి, (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ పాఠ శాలలో సీఎం కప్ మండల స్థాయి పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అం దించారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ నర్సింగరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామాంజనేయ, ఎంపీడీవో శంకర్, ఎంఈవో రాము, ఎస్‌ఐ గంగారాం, పీడీ వహేదా బేగం, శ్రీను, వెంకటేష్, సంతోష్, రోహిత్ పాల్గొన్నారు.

నెన్నెల, (ఆంధ్రజ్యోతి): గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎంఈవో చంద్రశేఖర్‌రెడ్డి, పీడీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం, (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ సెకం డరీ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి పోటీలను నిర్వహించారు. సత్యనారాయణరెడ్డి, చేకుర్తి సరోజ, తహసీల్దార్ సదానందం, ఎస్‌ఐ శ్వేత, పీడీలు క్రీడాకారులు పాల్గొన్నారు.

వామ్మో చలి...!

5వ పేజీ తరువాయి

నడపాల్సి వస్తోంది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ఆయా ఏరియాల్లో చలి తీవ్రత అధికంగా ఉంటోంది. ఉదయం ఎనిమిది గంటలు దాటితే తప్ప సూర్యుడు అగుపించడం లేదు.

జిల్లాలో 10.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు...

జిల్లాలో గురువారం 10.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జన్నారం మండలం తపాల్‌పూర్‌లో అత్యల్పంగా 10.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుకాగా, జన్నారం మండల కేంద్రంలో 11.5, దండేపల్లి మండలం వెల్గనూర్‌లో 11.7, హాజీపూర్ మండలం ర్యాలీ గడ్‌పూర్‌లో 11.8, హాజీపూర్, పాత మంచిర్యాల, కాసిపేట మండలం కొండాపూర్‌లో 12.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

నేతకాని మహర్ సంక్షేమ సంఘం కార్యవర్గం


ఎన్నికైన మండల, యూత్ కమిటీ సభ్యులు

భీమారం, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ నేతకాని మహర్ సంక్షేమ సంఘం మండల, యూత్ కమిటీని భీమారంలో గురువారం ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా కోట రాజం, ఉపాధ్యక్షులుగా ఆకుదారి శంకర్, జాడి రాజన్న, కోట రవి, ప్రధాన కార్యదర్శిగా వనపర్తి రాజం, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా తిరుపతి, కార్యదర్శిగా ఆకుదారి స్వామి, సహాయ కార్యదర్శిగా శంకర్, ప్రచార కార్యదర్శులుగా విష్ణు, మొగిలి, అధికార ప్రతినిధిగా ఆకుదారి రాజం, కోశాధికారిగా రాములు, పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. మండల యూత్ కమిటీ అధ్యక్షుడిగా దుర్గం తిరుపతి, ఉపాధ్యక్షులుగా గజ్జెల సురేష్, దుర్గం రమేష్, ప్రధాన కార్యదర్శిగా శంకర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సందీప్, ప్రచార కార్యదర్శులుగా రమేష్, వినోద్, అధికార ప్రతినిధిగా లింగేష్, కోశాధికారిగా మురళి, సభ్యులను పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తాం


సభ్యత్వ నమోదులో పాల్గొన్న అశోక్, శ్రీహరి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలను కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, సబ్ కమిటీ దృష్టికి తీసుకువెళ్తామని కేంద్ర సంఘం సలహాదారు సంద అశోక్ తెలిపారు. గురువారం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఐటీఐ కార్యాలయంలో చేపట్టిన సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ టీఎన్‌జీవో సంఘం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని, ఇప్పటివరకు అనేక హక్కులను సాధించిందన్నారు. జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కేజియా రాణి రామ్‌కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శులు సునిత, ప్రభు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): యోగాతో మానసిక ఒత్తిళ్లను దూరం చేయవచ్చని యోగా గురువులు సుధాకర్, మేఘనలు తెలిపారు. గురువారం ఆయూష్ డీపీఎం రవి రాథోడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సాయికుంట బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు యోగా నేర్పించారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించాలి

కాసిపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించి మొక్కలను అందుబాటులోకి తేవాలని డీఆర్‌డీవో కిషన్ అన్నారు. గురువారం సోమగూడెం (కే), లంబాడితండా(ఎస్), కోనూరు పంచాయతీల్లోని నర్సరీలను పరిశీలించారు. మండలంలో రెండున్నర లక్షల మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. కోనూరులో పశువుల కొట్టం ఎరువు గుంతను ప్రారంభించారు. ఏపీవో నవీన్‌కుమార్, ఈసీ మల్లేష్, టీఏలు అనూష, వినోద్‌కుమార్, శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాల విడుదల

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): హైద్రాబాద్‌లో జనవరి 5, 6, 7 తేదీల్లో జరిగే అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ 2వ మహాసభల కరపత్రాలను గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో విడుదల చేశారు. జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ దళితవర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు నేటికీ అందడం లేదన్నారు. రవి, వెంకటస్వామి, లక్ష్మణ్, గోపి, రామ్‌సాగర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలుపాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సత్యనారాయణసింగ్

కాసిపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఎంపీడీవో సత్యనారాయణసింగ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేశామన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్, బీఆర్‌ఎస్ నాయకులు వాసుదేవ్, పార్టీల నాయకులు జనార్దన్‌రెడ్డి, రాజమౌళి, రమేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.

కోటపల్లి, (ఆంధ్రజ్యోతి): పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలుంటే తెలపాలని ఎంపీడీవో లక్ష్మయ్య కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఏదైన అభ్యంతరాలుంటే శుక్రవారం పరిష్కరిస్తామని, 17న తుది జాబితా ప్రచురిస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

పట్టాలు లేక...పథకాలకు దూరం

● ధరణి తప్పిదాలతో రైతుల అవస్థలు ● సర్వేలు చేసినా సమస్య తీరని వైనం

భీమిని, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఏళ్లుగా సాగు చేస్తున్న పట్టా భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడంతో సంక్షేమ పథకాలకు రైతులు దూరమవుతున్నారు. మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో సర్వే నంబరు 1 నుంచి 59 వరకు 300 ఎకరాల పెద్ద పట్టా, 300 ఎకరాల లావణి పట్టా భూమి ఉంది. 600 ఎకరాల్లో సుమారు 80మంది రైతులు సాగు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి నూతన పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేసింది. భూములకు సంబంధించిన రికార్డులు ఆన్‌లైన్‌లో లేకపోవడంతో రెవెన్యూ అధికారులు ఈ భూములను వివాదాస్పద భూముల జాబితాలో చేర్చారు.

● ప్రభుత్వ పథకాలకు దూరం...

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతుబంధు, బీమా, పంట రుణాలు పొందలేక పోతున్నారు. ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదని తెలిపారు. పెండిం గ్‌లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు ఆశలు పెట్టుకున్నారు.


భూ సర్వేను పరిశీలిస్తున్న బెల్లంపల్లి ఆర్డీఓ శ్యామలాదేవి (ఫైల్)

● మండలం మార్పు కావడంతో...

పరిపాలన సౌలభ్యంలో భాగంగా 2016లో తంగళ్లపల్లి గ్రామం కుమరంభీం జిల్లా దహెగాం మండలం నుంచి భీమిని మండలంలో కలిపారు. తంగళ్లపల్లి గ్రామరెవెన్యూ రికార్డులు భీమిని తహసీల్దార్ కార్యాలయానికి ఇవ్వలేదు. 1983లో దహెగాం తహసీల్దార్ కార్యాలయానికి మావోయిస్టులు నిప్పు పెట్టడంతో రెవెన్యూ రికార్డులు దగ్ధమయ్యాయి. దీంతో దహెగాం మండలం నుంచి భీమిని మండలానికి రెవెన్యూ రికార్డులు అందకపోవడమే భూ సమస్యకు ప్రధాన కారణం.

● రెవెన్యూ అధికారులు సర్వేలు చేసినా...

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 2022లో గ్రామంలో రీ సర్వే చేశారు. సర్వే చేసి మూడు ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకు భూమి హక్కు పత్రాలు రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

పట్టాలు త్వరగా ఇవ్వాలి...



మూడు తరాలు మారినా పట్టాలు రావడం లేదు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని రైతులకు పట్టాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

-ఇందూరి భూమేష్, మాజీ సర్పంచు, చిన్నతిమ్మాపూర్.

సంక్షమ పథకాలు అందడంలేదు...



భూములకు పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందడంలేదు. అధికారులు, నాయకులు స్పందించి కొత్త పాసు పుస్తకాలు అందించాలి.


-ఇందూరి బాలేష్, తంగళ్లపల్లి, రైతు

సాగు చేస్తున్నాం...పట్టాలు లేవు...



సాగు చేస్తున్నాం కానీ మాకు పట్టాలు లేవు. రెవెన్యూ అధికారులు రీ సర్వే చేసినప్పటికీ నేటికీ పట్టాలు రాలేదు. మాకు ప్రభుత్వం త్వరగా న్యాయం చేసి పట్టాలు ఇప్పించాలి.

-అన్నం శ్రీనివాస్, రైతు, తంగళ్లపల్లి



న్యూస్ బాక్స్

'వందే భారత్' హాల్టింగ్ ఇవ్వాలి



రైల్వే మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ వంశీకృష్ణ

మందమర్రి టౌన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో నెలకొన్న సమస్యలతోపాటు వందే భారత్ రైల్‌కు హాల్టింగ్ ఇవ్వాలని గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రికి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

రక్తనమూనాల సేకరణ

కోటపల్లి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కోటపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బోధకాలు వ్యాధి నిర్ధారణ రక్తనమూనాల సేకరణ సర్వే ప్రారంభించారు. వైద్యాధికారి డాక్టర్ అరుణశ్రీ ఆధ్వర్యంలో ఆరు బృందాలుగా ఏర్పడి 300 మంది రక్త నమూనాలను సేకరించామన్నారు.

వామ్మో చలి..!

- 10 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- రెండు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు
- ఉదయం, సాయంత్రం వేళల్లో అధికమవుతున్న చలి
- ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్న జనం
- పొగమంచు కారణంగా వాహనదారుల ఇక్కట్లు



పొగ మంచులో వెళ్తున్న వాహన దారులు (ఫైల్)

మంచిర్యాల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు రోజులుగా చలి విజృంభిస్తోంది. మూడు రోజుల నుంచి క్రమేపీ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో మరింతగా చలి పెరుగుతుండటంతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ముఖ్యంగా రాత్రుళ్లు ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతల్లో మార్పులు జరగడంతో వాతావరణం చల్లబడుతోంది. ఉదయం 9 గంటల వరకు కూడా చలి ప్రభావం ఉండటంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచే చలి ప్రభావం కనిపిస్తోంది. శీతల గాలుల కారణంగా పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఉత్తర ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం అధికంగా ఉంటోంది.

ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు...

చలి తీవ్రత పెరగడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉదయం షిఫ్ట్ వెళ్లే సింగరేణి కార్మికులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులపైనా చలి ప్రభావం అధికంగా ఉంటోంది. చలి కారణంగా సింగరేణిలో గైర్హాజరు శాతం క్రమంగా పెరుగుతోంది. పాలు, కూరగాయల వ్యాపారులు తెల్లవా రుజామున ఐదు గంటలకే బయటకు వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం 10 గంటల వరకు కూడా రోడ్లపైకి జనాలు వచ్చేందుకు సాహసించడం లేదు.

పొగమంచుతో ఇబ్బందులు....

చలికి తోడు పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ మంచుతో కప్పబడి ఉండటంతో ఉదయం ఎనిమిది గంటలకు కూడా లైట్ల వెలుతురులో వాహనాలను..

మిగతా 7లో

ప్రమాదకరంగా ప్లాస్టిక్ వ్యర్థాలు

- పర్యావరణానికి పెనుముప్పుగా ప్లాస్టిక్ వాడకం
- అవగాహన కార్యక్రమాలు చేపడితేనే నివారణకు మార్గం

6



కాగజ్‌నగర్‌లో పడేసిన ప్లాస్టిక్ కవర్లు

సాఫ్ట్‌బాల్‌లో రాణిస్తున్న గురుకులాల విద్యార్థినులు

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు

7



సాఫ్ట్‌బాల్ ఆడుతున్న విద్యార్థినులు

చెవిలో పువ్వులతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



కలెక్టరేట్ ఎదుట చెవిలో పువ్వులతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నస్పూర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): డిమాండ్ల సాధనకు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. గురువారం కలెక్టరేట్ ఎదుట చెవిలో పువ్వులతో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఆందోళనకు ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు ధరణి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి సూరవేణి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణలు మద్దతు పలికారు. సీపీఐ నాయకుడు రేగుంట చంద్రశేఖర్, జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల జేఏసీ అధ్యక్షుడు జగదీష్, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, టీయుటీఎఫ్ అధ్యక్షుడు బన్న రవీందర్, ప్రధాన కార్యదర్శి పత్తి సత్తయ్యలు మద్దతు ప్రకటించారు. ఎస్ఎస్ఏ-జెఏసీ జిల్లా అధ్యక్షురాలు సుమలత, కార్యదర్శి రాజన్నలు మాట్లాడుతూ డిమాండ్ల సాధనకు ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఉద్యోగులు సుమన, దేవేంద్ర, జనార్దన్, నగేష్, శ్రీధర్, ముఖేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



హాస్టల్‌లో భోజనం చేస్తున్న డీఈవో యాదయ్య

కాసిపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్, మోడల్ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీలో వంట సామగ్రి, వంట గదిని పరిశీలించారు. మోడల్ స్కూల్, హాస్టల్‌ను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని తిని పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు తెలుసుకున్నారు. టీచర్లలో ఎక్కువ మంది గైర్హాజరయ్యారని, ఎందుకు అయ్యారని ఉపాధ్యాయులను ప్రశ్నించగా టీచర్లు సమ్మెలో ఉన్నట్లు డీఈవోకు తెలిపారు. లీవులో ఉంటే తప్పకుండా లీవు లెటర్ ఉండాలని లేదంటే చర్యలుంటాయని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలుంటాయన్నారు. ఎంఈవో వెంకటేశ్వరస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక



మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్, అదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో గురువారం జిల్లా క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు క్రికెట్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కె.ప్రదీప్, కోచ్ పి.ప్రదీప్‌లు తెలిపారు. వి.లక్ష్మణ్ సాయి, బి.అర్జున్, ఏ.రిషికేష్ చంద్ర (మంచిర్యాల), పి.మోక్షిత్, జె.అన్వేష్, యాష్‌రాజ్ సింగ్, అనాస్, డి.రిషి, బి.దినేష్ రాజ్, కె.ఇషాంత్, కె.వర్షిల్ (ఆదిలాబాద్), ఆర్.ధనుష్, మిర్జా రుబాన్ (నిర్మల్), రోహిత్ (కౌటాల), స్టాండ్‌బై ప్లేయర్స్‌గా ఎస్‌కె.జహీర్, టి.సాత్విక్ (మంచిర్యాల), ఇ.సైలేష్ (నిర్మల్), ఒ.సూర్య (ఆదిలాబాద్)లు ఎంపికయ్యారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హులను గుర్తించాలి



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న హౌజింగ్ డీఈ మునీందర్

కాసిపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హులను గుర్తించాలని హౌజింగ్ డీఈ మునీందర్ అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం రూ.5 లక్షలను అందజేస్తుందని, అర్హులైన వారినే గుర్తించాలన్నారు. మండల కేంద్రంలో నిర్మించే మోడల్ ఇందిరమ్మ హౌజ్‌ను నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. మోడల్ హౌజ్‌లో డబుల్ బెడ్‌రూం, కిచెన్, హాలు ఉండే విధంగా నిర్మాణం జరుగుతుందని, మోడల్ హౌజ్ ఆధారంగానే ఇంటి నిర్మాణం చేపట్టాలని, ప్రజలు ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను పరిశీలించారు. హౌజింగ్ ఏఈ లాయకత్ ఆలీ, ఎంపీడీవో సత్యనారాయణసింగ్, తహసీల్దార్ భోజన్న, ఎంపీవో షేక్ సఫ్దర్‌ఆలీ పాల్గొన్నారు.

కోనంపేట రోడ్డు నిర్మాణానికి అడ్డు చెప్పొద్దు



నెన్నెల రేంజ్ కార్యాలయం ఎదుట బైఠాయించిన కోనంపేట గ్రామస్థులు

నెన్నెల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నెన్నెల-కోనంపేట రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఉన్నప్పటికీ అధికారులు పనులు నిలిపి వేయడంపై కోనంపేట గ్రామస్థులు మండిపడ్డారు. కుంటిసాకులతో రోడ్డు పనులకు అడ్డు చెప్పొద్దంటూ నెన్నెల రేంజ్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నాకు దిగారు. రోడ్డు పనులకు అడ్డు చెప్పొదంటూ నినాదాలు చేశారు. కలెక్టర్, డీఎఫ్‌వో రావాలని డిమాండ్ చేస్తూ మూడు గంటల పాటు బైఠాయించారు. ఎఫ్ఆర్‌వో అందుబాటులో లేకపోవడంతో సెక్షన్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ రోడ్డు లేక అవస్థలు పడుతున్నామని, అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ కూడా గ్రామానికి రాలేని దుస్థితి ఉందన్నారు. ఎడ్లబండ్లపై దవాఖానాలకు వెళ్లాల్సి వస్తోందని, సకాలంలో వైద్యం అందక పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయని పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు పనులు ప్రారంభం కావడంతో రిజర్వు ఫారెస్టులో పనులు చేయొద్దంటూ అటవీశాఖ అధికారులు నిలిపివేశారన్నారు. కంకర లారీలను, యంత్రాలను పని స్థలానికి రాకుండా అడ్డుకోవడంతో నిలిచిపోయాయన్నారు. రిజర్వు ఫారెస్టులో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు తీసుకున్న తరువాతనే పనులు చేపడుతున్నామని కాంట్రాక్టర్ పేర్కొన్నారు. రిజర్వు ఫారెస్టులో సుమారు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖకు అనుమతులు ఉన్నాయని సెక్షన్ ఆఫీసర్ బాలకృష్ణ తెలిపారు. పర్మిషన్ పొందిన పీఆర్ వారు కాకుండా ఐటీడీఏ పనులు చేపడుతున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయడం వల్లే నిలిపి వేశామన్నారు. ఐటీడీఏ పేరిట అనుమతులు తెచ్చుకొని పనులు కొనసాగించుకోవాలని సూచించారు. కొడిపె శంకర్, రామ్‌టెంకి శ్రీనివాస్, తోడె బాపురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భికారి, జక్కయ్య పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15,16 తేదీల్లో జరగనున్న పరీక్షకు జిల్లాలో 48 కేంద్రాలను ఏర్పాటు చేశామని, 14,951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ మోతిలాల్, పోలీసు నోడల్ అధికారి బెల్లంపల్లి ఏఆర్ ఏసీపీ సుందర్, రీజియన్ కోఆర్డినేటర్‌గా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్‌రెడ్డిలను నియమించామన్నారు. పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. తాగునీరు, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామన్నారు.

ఈ నెల 15న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2, ఈ నెల 16న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 3, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 4 పరీక్షలు ఉంటాయని తెలిపారు.

నాడు రమ్మన్నారు.. నేడు పొమ్మంటున్నారు...

● కొత్త తిర్మలాపూర్ పునరావాస గూడెం వాసుల గోడు ● ఆందోళనలు, నిరసనలతో హోరెత్తిస్తున్న ఆదివాసీలు



ఆందోళనకు సిద్ధమవుతున్న కొత్త తిర్మలాపూర్ కొలాం గిరిజనులు

కాసిపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలకు పైగా కొలాం గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్లో తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు బోర్డులు ఏర్పాటు గిరిజనుల్లో ఆందోళన మొదలైంది. 1991లో తిర్మలాపూర్‌లోని 18 కుటుంబాలను రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు మైదాన ప్రాంతానికి తీసుకువచ్చి పునరావాస గూడాన్ని ఏర్పాటుచేశారు. ఒక కుటుంబానికి 3 ఎకరాలతోపాటు మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. భూములకు విలువ పెరగడంతో ప్రభుత్వం భూములను వెనక్కి తీసుకుంటామని అధికారులు నోటీసులు అందజేశారు. దీంతో ఆదివాసీ గిరిజనులు ఆందోళన బాటపట్టారు. ఇటీవల అధికారులు భూములను పరిశీలించేందుకు రావడంతో గిరిజనులు అడ్డుకుని నిరసన తెలిపారు.

● **జరిగింది ఇలా...**

రొట్టెపల్లి గ్రామపంచాయతీలోని దట్టమైన అడవిలో ఉన్న కొలాం గూడనే పాత తిర్మ లాపూర్. ఇక్కడ 21 కుటుంబాలు నివాసం ఉండేవి. వీరు మావోయిస్టులకు ఆశ్రయం కల్పిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసు అధికారులు 1991లో మైదాన ప్రాంతానికి తరలించే ఏర్పాట్లు చేపట్టారు. ఉపాధి కరువు అవుతుందని, రాలేమని చెప్పడంతో సాగు భూమితోపాటు ఇండ్లు నిర్మించి వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చి 18 కుటుంబాలకు పునరావాసం కల్పించారు.

భూములు స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

గిరిజనులకు 50 ఎకరాల భూమి చూపించి అధికారులు పత్రాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం తిరిగి భూములను తీసుకోవడానికి మార్గం సుగమమైంది. 2018లో మైనింగ్ అధికారులు రెవెన్యూ శాఖకు 500 ఎకరాల భూమి కావాలని దరఖాస్తు చేసుకుంది. దీంతో రెవెన్యూ అధికారులు రొట్టెపల్లి శివారులోని సర్వే నెంబరు 167/2 శివారులో 58.67ఎకరాలు, సర్వేనెంబరు 167/1/3లో 14.79, సర్వే నెంబరు 61/2లో 18.74, సర్వే నెంబరు 70/4లో 6.30 ఎకరాలు, సర్వే నెంబరు 112లో 14 ఎకరాలు, తిర్మలాపూర్ శివారులోని సర్వే నెంబరు 15లో 81, దేవాపూర్ శివారు ప్రాంతానికి చెందిన సర్వే నెంబరు 84లో 61.21, సర్వే నెంబరు 84/1లో 33.14 ఎకరాల భూమి మొత్తం 287 ఎకరాల భూమిని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అందజేశారు. అధికారులు సాగు భూముల్లో బోర్డులను ఏర్పాటు చేశారు.

భూముల కేటాయింపు ఇలా...

ఓరియంట్ సిమెంట్ కంపెనీ నాలుగో ప్లాంటు విస్తరణలో భాగంగా 400 ఎకరాల అటవీ భూమిని తీసుకుంది. పరిశ్రమలు అటవీ భూములను తీసుకున్నప్పుడు అంతే విస్తీర్ణం గల భూములను ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా దేవాపూర్, తిర్మలాపూర్, రొట్టెపల్లిలోని ప్రభుత్వ భూములను ఓరియంట్ సిమెంట్ కంపెనీ చౌక ధరలకు కొని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులకు అప్పగించడం చర్చనీయాంశమైంది.

మేము బతుకుడెట్ల - ఆత్రం గంగు,

ఎన్నో ఏండ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూములను అధికారులు తీసుకుంటే మేమెట్ల బతుకుడు. మాకు దున్నుకునేందుకు భూములు కావాలి. భూములు లేకుండా మేము ఎట్లా బతుకుడు. మాకు న్యాయం చేయాలి.

రైతులకు న్యాయం చేస్తాం - భోజన్న, తహసీల్దార్

అర్హులైన రైతులందరికి న్యాయం చేస్తాం. ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం. న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతాం. ఎవరుకూడా ఆందోళనలు చేయవద్దు.